భద్రతపై మహిళలకు భరోసా కల్పించడం కోసం షీటీం ఏర్పాటు




**PCW**
**తెలుగు దినపత్రిక**
PCW News Broadcasting PVT Ltd

వరంగల్ జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చాలి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 200 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 18 జులై 2024


# విలన్ల అరెస్ట్ క్లైమాక్స్‌లోనే

కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఢిల్లీలో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



- కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే
- ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మడిహట్టికోసం మహాసిఎంతో మాట్లాడుతా
- కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు

**న్యూఢిల్లీ,17(పిసిడబ్ల్యూ న్యూస్):** పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది.

మిగతాది 2లో...



# నాటో ద్వంద్వ ప్రమాణాలు

- నాటో చీఫ్ వార్నింగ్ పై భారత్ స్పందన
- రష్యాతో వాణిజ్యం కొనసాగించే దేశాలకు నాటో చీఫ్ హెచ్చరిక
- 100 శాతం సెకండరీ ఆంక్షలు విధిస్తామని స్పష్టీకరణ
- నాటో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందన్న భారత విదేశాంగ శాఖ

**న్యూఢిల్లీ,17(పిసిడబ్ల్యూ న్యూస్):** రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తే తీవ్ర ఆంక్షలు విధించే అవకాశం ఉందని నాటో (నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) సెక్రటరీ జనరల్ మార్క్ రూట్ హెచ్చరించిన నేపథ్యంలో, భారత్ గట్టి స్పందనను వ్యక్తం చేసింది. ఈ విషయంపై ద్వంద్వ ప్రమాణాలను అనుసరించవద్దని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రంధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. భారత్‌కు ఇంధన భద్రత అత్యంత ప్రాధాన్యత అని, ఈ విషయంలో మార్కెట్‌లో అందుబాటులో ఉన్న అవకాశాలు మరియు ప్రపంచ పరిస్థితుల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటామని ఉద్ఘాటించారు.మార్క్ రూట్, అమెరికా సెనేటర్లతో కలిసి వాషింగ్టన్‌లో జరిగిన ఒక సమావేశంలో, భారత్, చైనా, బ్రెజిల్‌లు రష్యాతో వాణిజ్యాన్ని కొనసాగిస్తే 100 శాతం సెకండరీ ఆంక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు మిగతాది 2లో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు..



స్పందించిన బండి సంజయ్

కేసీఆర్ చేసిన పాపాల వల్ల నోటీసులు వచ్చాయన్న బండి సంజయ్

తనతో పాటు కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆరోపణ

తనకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానన్న బండి సంజయ్

2లో.

# క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా

## సిఎం రేవంత్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక

అసత్య ఆరోపణలకు మూల్యం తప్పదు

తనకు డ్రగ్స్ కేసులతో సంబంధాలు ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్న

ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్

అసత్య ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డిని కోర్టుకు లాగుతానని హెచ్చరిక


**హైదరాబాద్, 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తనపై అసత్య ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డిపై కేసు వేస్తానని కెటిఆర్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేశారని కేటీఆర్ అన్నారు. దిల్లీలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు

మిగతాది 2లో...



## హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

### గచ్చిబౌలి పిఎస్ కేసు కొట్టివేత




**హైదరాబాద్, 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కింది. రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసును హైకోర్టు కొట్టేసింది. కాగా, సొసైటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. పెద్దిరాజు ఫిర్యాదు మేరకు రేవంత్ రెడ్డి, కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి 2020లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు జూన్ 20న తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా గురువారంఈ కేసు తీర్పు వెల్లడించింది హైకోర్టు. ఫిర్యాదుదారుడు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది.

# ఆమోదయోగ్యమే

## బిసి ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

- న్యాయనిపుణలుతో చర్చించే వ్యాఖ్యానిస్తున్నట్లు వెల్లడి
- బిఆర్ఎస్ వాళ్లు బిసి ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారని విమర్శలు
- తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై ఆగ్రహం

**హైదరాబాద్, 17(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.

మిగతాది 2లో...



# ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు

- పునరుత్పాదక ఇంధనాలపై సహకారం
- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

**హైదరాబాద్, 17(పిసిడబ్ల్యూ న్యూస్):** పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు- చేయాల న్నారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. మిగతాది 2లో...



## హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు

- తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సంచలన ఆరోపణలు - హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు ఉన్నారన్న టీసీఏ - ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు ఫిర్యాదు



# విలన్లు అరెస్ట్ క్లైమాక్స్‌లోనే

(మొదటి పేజి తరువాయి)

ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికి సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్

అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు

34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# బిసి ఆర్డినెన్స్ ఆమోదయోగ్యమే

(మొదటి పేజి తరువాయి)

అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. తాను న్యాయపరంగా అందరినీ సంప్రదించే కాంగ్రెస్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను సమర్థిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తునట్లు చెప్పారు. తనపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి చెప్పడం లేదని కవిత చురకలంటించారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ఏడారిగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ హక్కులను చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలించే హక్కులేదని, తక్షణమే రాజీనామా చేయాలని కవిత డిమాండ్ చేశారు. గోదావరి రివర్ మెనేజ్‌మెంట్ బోర్డు హైదరాబాద్‌లో ఉంటే కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ విజయవాడలో ఉంటుందని విభజన చట్టంలో ఉందని చెప్పారు. రెండు నదులకు సంబంధించిన బోర్డు విషయంలో రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని చురకలంటించారు. మన భూభాగంలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రిపేర్లు తెలంగాణ ప్రభుత్వం చేయాలని, ఎపి భూభాగంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ రిపేర్లు చంద్రబాబు ప్రభుత్వం చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. నదులు అనుసంధానం విషయంలో కమిటీలు ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చింది ఏమీ లేదని కవిత మండిపడ్డారు.

# ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు

(మొదటి పేజి తరువాయి)

పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷-లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణ తో పాటు-గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా

(మొదటి పేజీ తరువాయి)

సీఎం క్షమాపణ చెప్పకపోతే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదైందా దానితో నాకు సంబంధమున్నట్లు- ఆధారాలున్నాయా దమ్ముంటే బయటపెట్టాలని సీఎంను సవాల్ చేస్తున్నానని అన్నారు. నేరుగా నా ముందు నిలబడే ధైర్యం లేక చిట్‌చాట్లు చేస్తున్నారు. ఇలా వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సీఎంకు కొత్తకాదు. రేవంత్‌రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. కేటీ-ఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. బనకచర్లపై సీఎం అడ్డంగా దొరికారని.. చిట్‌చాట్ పేరుతో తప్పును కప్పిపుచ్చు కునేందుకు యత్నించారని ఆరోపించారు. బనకచర్లపై తాను చేసిన సవాల్‌ను సీఎం రేవంత్ స్వీకరించలేదన్నారు. ఈ అంశంలో ఏపీకి వత్తాసు పలకడాన్ని తప్పుపడుతున్నట్లు- హరీశ్ చెప్పారు.

# హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు

**తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సంచలన ఆరోపణలు**

**హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు ఉన్నారన్న టీసీఏ**

**ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు ఫిర్యాదు**

**హైదరాబాద్, 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) సంచలన ఆరోపణలు చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో అక్రమాల వెనుక వీరి హస్తముందని ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు. హెచ్‌సీఏ అక్రమాల్లో మరికొందరి పాత్ర ఉందని వారు ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ జరిపి జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌లపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.బీఆర్ఎస్ హయాంలో పెద్దల అండదండలతో జగన్‌మోహన్ రావు హెచ్‌సీఏ ప్రెసిడెంట్ అయ్యారని ఫిర్యాదులో పేర్కొన్నారు. క్రికెట్‌కు సంబంధం లేని రాజకీయ నేతల ప్రమేయంపై విచారణ చేయాలని సీఐడీని టీసీఏ అధికారులు కోరారు. హెచ్‌సీఏ అక్రమాల వ్యవహారంపై సీఐడీతో పాటు ఈడీకి కూడా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేసింది. మనీలాండరింగ్ కోణం ఉందని విచారణ జరపాలని టీసీఏ ఫిర్యాదులో తెలిపింది. ఇప్పటికే హెచ్‌సీఏ అక్రమాలపై పూర్తి వివరాలు అందజేయాలని సీఐడీనీ ఈడీ కోరింది.

# నాటో ద్వంద్వ ప్రమాణాలు

(మొదటి పేజి తరువాయి)

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్‌తో శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకోకపోతే ఈ ఆంక్షలు విధిస్తామని ఆయన తెలిపారు. ఈ హెచ్చరికలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల రష్యాతో వాణిజ్యం కొనసాగించే దేశాలపై కఠిన సుంకాలు విధిస్తామని చేసిన వ్యాఖ్యలకు అనుగు ణంగా ఉన్నాయి.భారత్, రష్యా నుంచి డిస్కౌంట్ ధరలకు చమురు కొనుగోలు చేస్తూ, దేశీయ ద్రవ్యోల్బణాన్ని నియంత్రణలో ఉంచడంతో పాటు, ఆర్థిక వృద్ధిని నిలకడగా కొనసాగిస్తోంది. భారత్ 80 శాతం చమురు మరియు 50 శాతం సహజవాయువు దిగుమతులపై ఆధారపడుతుంది. ఈ నేపథ్యంలో, భారత్‌కు ఇంధన భద్రత కీలకం. అయితే, నాటో సభ్య దేశాలైన టర్కీ, హంగరీ, స్లోవాకియా వంటి దేశాలు కూడా రష్యా నుంచి ఇంధన దిగుమతులు చేస్తున్నాయని, వీటిపై నాటో మౌనంగా ఉంటోందని భారత్ గుర్తు చేసింది. ఈ ద్వంద్వ ప్రమాణాలపై జైస్వాల్ ప్రత్యేకంగా హెచ్చరించారు. కేంద్ర ఇంధన మంత్రి హర్దీప్ సింగ్ పురీ గతంలో, రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ చమురు ధరలు స్థిరంగా ఉన్నాయని, లేకపోతే బ్యారెల్‌కు 120-130 డాలర్లకు చేరేవని వెల్లడించారు. ఈ సందర్భంగా, భారత్ తన ఇంధన వనరుల విషయంలో జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేసింది


# సచివాలయ పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు



**హైదరాబాద్, 17(పిసిడబ్ల్యూ న్యూస్):** డా అంబేద్కర్ తెలంగాణ సచివాల యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ- ఆధ్వర్య ంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సచివాల యం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివా లయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొన సాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శ నలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భూక్యా, ఆలయ కమిటీ- అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు హాజరయ్యారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు..



**హైదరాబాద్, 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన పాపాల కారణంగానే ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. 24న ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం ఇవ్వాలంటూ జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయనకు లేఖ రాశారు. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి హైదరాబాద్‌లోని లేక్ వ్యూ అతిథి గృహానికి రావాలని సూచించారు. ఈ లేఖపై బండి సంజ య్ స్పందిస్తూ, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చినట్లు తెలిపారు. తనతో పాటు తన కుటుం బం, సిబ్బం ది ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆరోపించా రు. పడక గదిలో దంపతుల మాటలను కూడా ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారని మండిపడ్డారు. తనకు తెలిసిన, తన వద్ద ఉన్న సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని ఆయన అన్నారు.

# భద్రతపై మహిళలకు భరోసా కల్పించడం కోసం షీటీం ఏర్పాటు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్






**హన్మకొండ : జులై 17(పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట డివిజన్ పరిధిలోని మహిళలు, విధ్యార్థులకు భద్రతపై భరోసా కల్పించడంలో భాగంగా నర్సంపేటలో ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. నర్సంపేట డివిజన్ పరిధిలో మహిళల భద్రత కోసం నర్సంపేట పట్టణ కేంద్రంలో పోలీస్ సిబ్బంది నివాస సముదాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన షీ టీం కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించగా నర్సంపేట షీ టీం విభాగం తొలి ఎస్ఐ గా నియమించబడిన స్వాతిని పోలీస్ కమిషనర్ మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట నూతనంగా ఏర్పాటు చేసిన షీ టీం విభాగం నిర్వహించాల్సిసన విధులపై షీ టీం ఏసిపి సదయ్య పోలీస్ కమిషనర్‌కు వివరించగా, మహిళ, కాలేజీ, పాఠశాల విధ్యార్థునుల భద్రత కోసం షీ టీం తరుపున కాలేజీ విధ్యార్థునులు అకతాయిల నుండి తమకు తాము రక్షించుకొనేందుగాను షీ టీం ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫేన్స్‌లో భాగంగా విద్యార్థునులకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ అందించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న నర్సంపేట పట్టణంలో పదుల సంఖ్యల ఉన్నత విద్యకు సంబంధించిన కళాశాలతో పాటు, చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో వివిధ అవసరాల కొసం నర్సంపేట నగరానికి వచ్చి పోయే మహిళలతో పాటు స్థానిక మహిళలు, విద్యార్థునులకు భద్రత కల్పించడం కోసమే నర్సంపేటలో షీ టీం విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రస్తుతం మూడు షీ టీంలు పనిచేస్తున్నాయని ఎవరైన ఆకతాయిలు మహిళలను వేధించిన, ల్కైంగిక వేధింపులు గురిచేసిన తక్షణమే నర్సంపేట టీం విభాగం ఫోన్ నంబర్ 8712552326 సమాచారం అందించాల్సి వుంటుందని నర్సంపేటలో ఏర్పాటు చేసినట్లే రాబోవు రోజుల్లో జనగామ జిల్లా కేంద్రంలోను షీ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని అదే విధంగా అవకాశాన్ని బట్టి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరిన్ని షీ టీం బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారుఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్, నర్సంపేట, షీ టీం ఏసిపిలు రవీందర్ రెడ్డి, సదయ్య, వరంగల్ పోలీస్ కమిషనరేట్ షీ టీం ఇన్స్‌స్పెక్టర్ సుజాత, నర్సంపేట ఇన్స్‌స్పెక్టర్ రఘు, దుగ్గొండి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ సాయిరమణ, నర్సంపేట డివిజన్ ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.**నర్సంపేట, ఖానాపూర్, దుగ్గొండి పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం నర్సంపేట డివిజన్ పరిధిలోని నర్సంపేట, దుగ్గొండి, ఖానాపూర్ పోలీస్ స్టేషన్లతో పాటు, నర్సంపేట ఏసిపి, దుగ్గొండి సర్కిల్ పోలీస్ కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ అధికారులు పోలీస్ కమిషనర్ కు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడం తో పాటు, స్టేషన్ పనీతీరూ, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారిని అడిగి తెలుసుకున్నారు.

# ఘనంగా తీజ్ పండగ ఉత్సవాలు

• బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు



**ఖానాపూరం జులై 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** బంజారా సోదరీ సోదరీమణుల అనాది కాలము నుండి వస్తున్నటువంటి సాంప్రదాయ పండుగలో భాగంగా తీజ్ పండుగను మండలంలోని బాలు తండా, కొత్తూరు తండాలలో ఉత్సవాలను తండావాసులు మరీ ముఖ్యంగా యువతి యువకులు నృత్యాలు ప్రదర్శిస్తూ జరుపుకోవడం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ నర్సంపేట ఏఎంసి చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ తండావాసులను కలిసి తీజ్ పండుగ ఉత్సవాలలో పాల్గొనడం జరిగింది.ప్రతి ఏడాది దాటుడు పండుగ అనంతరం సేవాలాల్ చేసే బంజారాలలో అతి ముఖ్యమైనటువంటి పండుగ తీజ్ పండుగని ఇలాంటి కార్యక్రమములలో మేము పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ముఖ్య అతిధులు తెలియజేశారు.యువతి యువకుల నృత్యాలు డీజే పాటలు తండాలలో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు కోరే సుధాకర్, రంగాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు బందారపు శ్రీనివాస్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, తండా పెద్దలు మంగ నాయక్, బోడ వెంకన్న, రాము, బాలు, జి గోపియా, పూజారి,రంజాన్ యువతి యువకులు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్, ఆర్టీసీ డ్రైవర్లకు డ్రంక్ అండ్ తనిఖీలు చేసిన ట్రాఫిక్ పోలీసులు




**హన్మకొండ : జులై 17(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్య నారాయణ ఆధ్వర్యంలో గురువారం ఫాతిమా సెంటర్లో ముందస్తు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఆర్టీసీ మరియు స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం తప్పని సరిగా స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లను వారు తాగి ఉన్నారా లేదా అని పరీక్షించాలని, అలాగే ఆర్టీసీ యాజమాన్యం సైతం బస్సు డ్రైవర్లను కూడా తప్పని సరిగా రోజువారి తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిం చాలని ఇటీవల కాలంలో అధిక శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వాహన దారు లు రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని ముఖ్యంగా భారీ వాహన దారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఇలాంటి ప్రమాదాల నివారణకై స్కూల్ బస్సు ఆర్టీసీ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఏసీపీ తెలిపారు. కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్నతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.






# వరంగల్ జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చాలి




**హన్మకొండ జులై 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ డాక్టర్ సత్య శారద దేవి సూచనలతో వరంగల్ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు తీర్చిదిద్ది ఆరోగ్య సేవలు అందిస్తున్న క్రమంలో ఇంక్వాస్ పరిశీలించి ఈ క్రింది ఇనిస్ట్యూట్స్ లను కాయకల్ప అవార్డుకు నమోదు చేసినందుకు జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు సంబంధిత మెడికల్ ఇన్సిట్యూట్ ల సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఇందులో ప్రధానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గీసుకొండ, పర్వతగిరి, సంగెం, నెక్కొండ, నల్లబెల్లి, మేడ పెల్లి, కేశవాపూర్, అలంకానిపేట, పైడిపల్లిపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కీర్తి నగర్, దేశాయిపేట, చింతల్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు నర్సంపేట 3, అశోక్ నగర్ 1, తిమ్మంపేట్, రెడ్లవాడ, ఇటికాల పెల్లి, ధర్మవరం అమీనా బాద్, కోనాపురం, తూర్పు తండా గవిచర్ల కాయకల్ప అవార్డు 2024 - 2025 సంవత్సరానికి ఎంపిక కావడం గర్వించదగినదని తెలిపినారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ కలెక్టర్ ఆదేశాలను పాటించి వరంగల్ జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చాలని తెలిపినారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం






**హన్మకొండ : జులై 17(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల టౌన్ పరకాల, నడికూడ మండలాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి. ఇందిర మహిళ శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించుకుని చెక్కుల పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల సమీపం లోని మహాదేవ కన్వెన్షన్ హాలులో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా పరకాల నియోజకవర్గం లోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరీష్, పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, వరంగల్, హనుమకొండ జిల్లాల డిఆర్డిఓలు మేన శ్రీను, కౌసల్య దేవి, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బ్యాంకు లింకేజీ రుణాలలో 2024- 25 సంవత్సరానికి గాను నియోజకవర్గం లోని పలు మండలాలకు రూ.118 కోట్లు, 2025-26 సంవత్సరానికి గాను రూ. 17 కోట్లు వడ్డీ లేని రుణాలలో 2024 -25 సంవత్సరానికి గాను రూ. 3.85 కోట్లు, 2025-26 సంవత్సరానికి గాను రూ. 78 లక్షలు, లోన్ బీమా కింద 34 క్లేయిమ్ లను పరిష్కరించి రూ. 30.26 లక్షలు, ఆరు ప్రమాద బీమా క్లెయిమ్ లను పరిష్కరించి రూ.60 లక్షలు చెక్కులను, అదేవిధంగా గీసుకొండ, సంగెం మండలాలకు సంబంధించి వడ్డీ లేని రుణాలు రూ. 6.78 ఓట్లు, బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 13.42 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కులను మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే, కలెక్టర్, జిల్లా అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మహిళలు అనేక ఇబ్బందులను ఎదుర్కొనే వారిని, నేడు విభిన్న రంగాల్లో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని అన్నారు. అధికారులుగా, పైలెట్లుగా, వ్యోమ గాములుగా ఇలా భిన్న రంగాలలో మహిళలు రాణిస్తున్నారని, మహిళలు ఏదైనా సాధించడానికి ఇదొక నిదర్శనం అన్నారు. మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. మహిళలు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. మహిళల అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్తున్నామని అన్నారు. రాబోయే రోజులలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గం లోని మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ మహిళల అభివృద్ధి ధ్యేయంగా మహిళా డెయిరీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పరకాల నియోజక వర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు కృషి మరువలేనిదన్నారు. నియోజక వర్గంలో ఉపాధి అవకాశాలని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కుట్టు శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకునేందుకు మహిళలు ముందుకు వస్తున్నారని అన్నారు. మహిళలను వ్యాపారస్తులుగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 32 కోట్ల రూపాయలతో మహిళల భాగస్వామ్యంతో మహిళా డెయిరీ ని త్వరలో ఏర్పాటు చేసుకోబోతున్నట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. పరకాల పరిధిలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో త్వరలో మహిళా డైరీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గానికి సంబంధించి వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు సృజనాత్మకంగా ఆలోచించి ఏదైనా ఒక యూనిట్ను ఎంచు కున్నట్లయితే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ప్రోత్సాహం అందించనున్నట్లు తెలిపారు.వరంగల్, హనుమకొండ సెర్ఫ్ డైరెక్టర్ రజిని, డిఆర్డిఓ కౌసల్యాదేవి, శ్రీనివాస్, తాసిల్దార్ నాగరాజ్, అడిషనల్ డిఆర్డిఏ రేణుక సంబంధిత మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు. సెర్ఫ్ డైరెక్టర్ రజిత మాట్లాడుతూ వేల కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. మహిళా సంఘాలలో ఉన్న సభ్యులు తమ తమ గ్రామాల్లో మహిళా సంఘాలలో సభ్యులుగా లేని వారిని సభ్యులుగా చేర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్, తదితరులను మహిళా సంఘాల సభ్యులు, అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులను ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల తర్వాత ప్రభుత్వం రేషన్ కార్డులను ఇస్తుందన్నారు. రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలోని రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రతి కుటుంబం సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పరకాల, నడికూడ మండలాలకు చెందిన 2483 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో పలు మండలాలు చెందిన మహిళా సంఘాల సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలతో కలుగుతున్న ప్రయోజనాల నుంచి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.వరంగల్, హనుమకొండ , సెర్ఫ్ డైరెక్టర్ రజిని, డిఆర్డిఓ కౌసల్యాదేవి, శ్రీనివాస్, పరకాల తాసిల్దార్ , అడిషనల్ డిఆర్డిఏ రేణుక సంబంధిత మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు జీవన జ్యోతులు కావాలి...







- **కోటీశ్వరులను చేసే దిశగా అడుగులు**
- **మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**తిమ్మాపూర్,జులై17(పీసీడబ్ల్యూ న్యూస్):**మహిళలు తమ శక్తి సామర్థ్యాలతో ఆర్థిక స్వావలంభన సాధించడమే కాకుండా జగతికి జీవన జ్యోతులు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆకాంక్షించారు. గురువారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి లోని సాయిరాం గార్డెన్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిర మహిళా శక్తి సంబురాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలు తమ పిల్లలను తీర్చిదిద్దడం ద్వారా సమాజానికి ఉత్తమ పౌరులను అందించడమే కాకుండా అందివచ్చిన అవకాశాలను ఉపయోగించుకుంటూ ఆర్థికంగా శక్తివంతులు కావాలన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళలను లక్షాధికారులను చేసేందుకు కృషి చేయగా, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. అతివలు అంచలంచెలుగా ఎదుగేందుకు వీలుగా ప్రభుత్వం అనేక వినూత్న పథకాలు చేపట్టిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా ఓట్ల కోసం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఆయన చెప్పారు. అందులో భాగంనే వడ్డీ లేని రుణాలు ఇస్తుందని, అంతే కాకుండా ప్రభుత్వ పథకాల్లోనూ మహిళకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళా సంఘాలకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు అప్పగిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అభివృద్ధి అధికారి శ్రీధర్, ప్రాజెక్ట్ మేనేజర్లు సుధారాణి, తిరుపతి, వెంకట్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి,మహ్మద్ అబ్దుల్ సమద్, రాచపల్లి సరిత–ప్రసాద్, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, గూడ కమలాకర్, చంద్రమౌళి, అశోక్, గూడ స్వామి, అల్లాడి రఘు, అయితం మహేశ్ పాల్గొన్నారు

# కొండపలకలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన...

- **బీఆర్ఎస్ బాధితుడు**

**బొల్లు శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే భరోసా...**




**మానకొండూర్,జూలై17(పీసీడబ్ల్యూ న్యూస్):**మానకొండూర్ మండలం కొండప లకల గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. అందులో భాగంగానే బొల్లం శ్రీనివాస్ ఇంటిని సందర్శించి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయడంతో కొండపలకల గ్రామశాఖ బీఆర్ఎస్ అధ్యక్షునిగా కొనసాగుతున్న బొల్లం శ్రీనివాస్ ను ఆ పార్టీ సస్పెండ్ చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే రాక ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ బొల్లం శ్రీనివాస్ కు పూర్తి భరోసా ఇచ్చారు. నిరుపేదలే ప్రాతిపదికగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందని చెప్పారు. అందులో భాగంగానే బొల్లం శ్రీనివాస్ కు ఇల్లు మంజూరు చేశామని, బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారైనప్పటికీ ఇందిరమ్మ ఇంటికి అర్హుడు కావడం వల్లనే అతనికి ఇల్లు మంజూరైనట్టు ఎమ్మెల్యే చెప్పారు. శ్రీనివాస్ మాదిరిగా బీఆర్ఎస్ తోపాటు ఇతర పార్టీలకు చెందిన 270 మందికి ఈ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని ఆయన వివరించారు. ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో ఎవరికీ అన్యాయం జరగనివ్వమని, నిరుపేదలకు ఇళు ఇస్తామని చెప్పారు. పార్టీలు శాశ్వతం కాదని, మానవత్వమే ముఖ్యమని డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బొల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడైనప్పటికీ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదరించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని కొనియాడారు. ఇల్లు నిర్మాణం కొనసాగుతోందని, తొలి దఫా బిల్లు కింద లక్ష రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ అయినట్టు ఆయన చెప్పారు. తనకు సహరిస్తున్న ఎమ్మెల్యేకు, పార్టీ స్థానిక నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, నాగిశెట్టి రాజయ్య,నల్లగొండ రాములు, మాడ తిరుపతిరెడ్డి, దూలం వీరస్వామి, కోంద్ర సురేష్, బండి సంపత్, శ్రీనివాస్ రెడ్, పి.మొగిలి, కడారి ప్రభాకర్,ఆర్ శ్రీనివాస్ రెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్,రామకృష్ణ, కనకం కుమార్, గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య,కె.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి...

- **అర్హులైన వారందరికీ ఇళ్లిస్తాం: మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**తిమ్మాపూర్,జూలై17(పీసీడబ్ల్యూ న్యూస్):**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. గురువారం తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మండలానికి రెండు గ్రామ పంచాయతీ భవనాలు, రెండు అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. స్థలాల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయడంతో పాటు, ఈ ఆర్థిక సంవత్సరంలోనే రాష్ట్రవ్యాప్తంగా 1148 అంగన్వాడీ భవనాలు, 1144 గ్రామ పంచాయతీ భవనాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన పరిపాలన, మౌలిక వసతులు కల్పించాలనే బలమైన సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి మండలానికి రెండు గ్రామ పంచాయతీ భవనాలు మరో రెండు అంగన్వాడీ కేంద్రాలు నిర్మించాలనే ఆశయంతో తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పనులను వేగవంతం చేసింద న్నారు. పల్లె ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే ఈ ప్రణాళిక ముఖ్యోద్దేశమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని,ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెంద వద్దన్నారు. ఇంటి జాగా లేని వారి కూడా నివేశన స్థలాలిచ్చి ఇళ్లు మంజూరు చేస్తామని, జిల్లా కలెక్టర్ నుంచి అనుమతి రాగానే ఈ ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, మహ్మద్ అబ్దుల్ సమద్, రాచపల్లి సరిత–ప్రసాద్, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, గూడ కమలాకర్, చంద్రమౌళి, అశోక్, గూడ స్వామి, అల్లాడి రఘు, అయితం మహేశ్ పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ...




**కరీంనగర్,జులై17(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు జన్మదినాన్ని పురస్కరించుకొని మోడీ గిఫ్ట్ పేరు తో అందించిన సైకిలను గురువారం రోజున 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో తీగల గుట్టపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. పదవ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి నిరుపేద విద్యార్థినీ విద్యార్థుల ప్రయాణ కష్టాలను తీర్చడానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సైకిలను అందించడం గొప్ప విషయం అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు వోడ్నాల కోటేష్, గాండ్ల శ్రీనివాస్, కైలాస నవీన్, గాండ్ల నరేష్, కవ్వంపల్లి రవీందర్, గడప భాస్కర్, సురేందర్ రెడ్డి,మూల కిరణ్ కుమార్, జనుకుటి సుధాకర్, గంగాధర్, కన్నం శేఖర్, వంశీ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న డ్రాయింగ్, వ్యాస రచన, విచిత్ర వేషధారణ పోటీలు

**హన్మకొండ జులై 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసిన చిత్ర కళా శిక్షణ సంస్థ సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ప్రతి నెల యజ్ఞంలా నిర్వహిస్తున్న చిత్ర లేఖన పోటీల్లో భాగంగా జులై 21 వ తేదీన తెలంగాణ వారసత్వ సాంప్రదాయ సంస్కృతి అయిన బోనాల పండుగను పురస్కరించుకుని డ్రాయింగ్ పోటీలు, వ్యాస రచన పోటీలు, విచిత్ర వేషాధారణ పోటీలు, కవి సమ్మేళనం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మంజుల ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో ఉదయం 9 గంటల నుండి ప్రారంభం అవుతాయని నాలుగు విభాగాలుగా నిర్వహిస్తూ, ప్రతి విభాగం లో మొదటి, రెండవ, మూడవ బహుమతులు ఉంటాయని, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలు అందిస్తామని వివరాలకు 8143643337 లో సంప్రదించాలన్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన అడ్వకేట్ నక్క ప్రమోద్...




**కరీంనగర్,జూలై17(పీసీడబ్ల్యూ న్యూస్):** పద్మ శ్రీ అవార్డు గ్రహీత, ఎంఆర్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగని కరీంనగర్ లో అడ్వకేట్ నక్క ప్రమోద్ మర్యాద పూర్వకంగా కలిసి,సత్కరించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు పాఠశాలల, కళాశాలలలో ఎదుర్కొం టున్న సమస్యలను నక్క ప్రమోద్ ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకువెళ్లారు. మౌలిక వసతులు, ప్రత్యేక టాయిలెట్లు, రాంపులు, లిఫ్టల తో పాటు, అందుబాటులో బస్సులు వంటి సౌకర్యాల ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో 15 శాతం ఎస్సీ రిజర్వేషన్, మాదిగ వర్గీకరణ శాతం అమలు జరిగేలా చూడాలని మందకృష్ణ మాదిగ ను కోరారు.

## వెల్గటూర్‌లో దారుణ హత్యకు గురైన యువకుడు...లవ్ అఫైర్..?



**వెల్గటూర్,జూలై17(పీసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో పాత వైన్స్ వెనుక సల్లూరి మల్లేష్ (35) అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. కిషన్‌రావు పేట కు చెందిన మల్లేష్‌ను తీవ్రంగా కొట్టి హత్య చేశారు. ప్రేమ వ్యవహారం కారణంగా హత్య జరిగిందని స్థానికులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బోయిని దివాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...

**- బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ...**



**తిమ్మాపూర్,జూలై17(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామంలో గుండెపోటుతో మృత్యువాత పడ్డ నిరుపేద బోయిని దివాకర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు సొల్లు అజయ్ వర్మ డిమాండ్ చేశారు. బోయిని అకాల మరణం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్టు చెప్పారు. ఇట్టి బీజేవైఎం మండల అధ్యక్షుడు అరుణ్, బిజెపి నాయకులు రాజు, పుల్లెల రాము,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, గుడి చైర్మన్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లలకు బ్యాడ్జీలను అందజేసిన సిరోలు తాహసిల్దార్ పున్నం చందర్



**మహబూబాబాద్, జులై 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సిరోల్ మండలం మన్నెగూడెం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు తరగతుల వారీగా క్లాస్ లీడర్లను ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన వారికి ఒకటవ తరగతి నుండి పదో తరగతి వరకు బ్యాడ్జిలను సీరోలు తాహసిల్దార్ పొన్నం చందర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. స్కూల్ కెప్టెన్ బాడ్జిని పదో తరగతి విద్యార్థినికి పంపిణీ చేశారు.ఎంపికైన వారందరినీ తాసిల్దార్ అభినందించారు.మాజీ ఎంపీటీసీ కొండపల్లి సీతారాంరెడ్డి మరియు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లా లోని వివిధ నియోజకవర్గాల స్వేరో నెట్ వర్క్ కమిటీల నియామకం

- అక్షరం,ఆరోగ్యం,ఆర్థికం అనే నినాదమే మా నైజం
- జిల్లా అధ్యక్షులు బీబీపేట్ కె రాజు స్వేరో
- ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్,పటాన్ చెరువు,సంగారెడ్డి,నారాయణ ఖేడ్ నియోజకవర్గ స్వేరోస్ నెట్వర్క్ నూతన కమిటీలను జిల్లా స్వేరోస్ నెట్వర్క్ అధ్యక్షులు బీబీపేట్ కె రాజు స్వేరో ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వర్గాల విద్యాభ్యున్నతి కోసం, స్వేరోస్ నెట్వర్క్ ను తెలంగాణలో తిరిగి పూర్వ వైభవం తీసుకుని వచ్చేలా పనిచెయ్యాలని కమిటీ నాయకుల అందరికి దిశ నిర్దేశం చెయ్యడం జరిగింది అని అన్నారు. తదనంతరం కమిటీ నాయకుల పూర్తి వివరాలు తెలిపారు.జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షునిగా పి.సంగ్రాం స్వేరో,వైస్ ప్రెసిడెంట్ గ ఇషామ్ స్వేరో,జనరల్ సెక్రటరీ గా అనిల్ స్వేరో,ట్రెజరర్ సంపత్ స్వేరో,ఆర్గనైజింగ్ సెక్రటరీగ శాంసన్ స్వేరో,జాయింట్ సెక్రటరీగ శివ కుమార్ స్వేరో లను నియమించారు.సంగారెడ్డి నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జీగ గరంపల్లి లక్ష్మన్ స్వేరో,అధ్యక్షునిగా కోస్గి శ్రీనివాస్ స్వేరో,వైస్ ప్రెసిడెంట్ గా బేగరి మల్లేష్ స్వేరో,జనరల్ సెక్రటరీగ తోంట నరేష్ స్వేరో,ట్రెజరర్ గ హృదయ్ చరణ్ స్వేరో, ఆర్గనైజింగ్ సెక్రటరీగ నందికంది సందీప్ స్వేరో లను నియమించారు. తదనంతరం న్యాల్కల్ మండలం ప్రెసిడెంట్ గా నర్సింలు స్వేరో,ఝూరసంఘం మండలం అధ్యక్షులుగా వినయ్ కుమార్ స్వేరో,సదాశివపేట మండలం ప్రెసిడెంట్ గ పెద్దింటి అజయ్ స్వేరో,ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు స్వేరోలతో కమిటీ నిర్మాణం చెయ్యడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా స్వేరోస్ నెట్వర్క్ గౌరవ అధ్యక్షుడు నటరాజ్ RSP స్వేరో,స్వేరో జిల్లా అధ్యక్షులు బీబీపేట్ కె రాజు స్వేరో,జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్ స్వేరో,స్పోక్స్ పర్సన్ మల్లేష్ గౌడ్ స్వేరో,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అయాన్ అరుణ్ స్వేరో,అరుణ్ కుమార్ స్వేరో,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో భారీగా తగ్గిన పంట సాగు విస్తీర్ణం

- ఇటుకాలం లేక..... అటు చెరువులో, బావుల్లో నీళ్ళు లేక.....
  ప్రాజెక్టుల ద్వారా చెరువులు నింపే పరిస్థితి లేదు.
- రైతులకు మొండి చెయ్యి చూపిస్తున్న ప్రభుత్వం.

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ప్రాజెక్టులు ఉన్నా, రైతుల కలలు కల్లా గానే మిగులుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.గడిచిన సంవత్సరం కాలంలో వరినాట్లు పూర్తి చేసిన రైతులకు ఇప్పుడు మొండి చెయ్యి చూపిస్తున్న ప్రభుత్వం. దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను కాపాడే నాధుడెవరు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న ఆరుగాలం కష్టపడే రైతన్నలు.ఈ సీజన్లో ఇప్పటివరకు కేవలం 46% భూముల్లోనే పంట సాగు చేసిన రైతులు.132 లక్షల ఎకరాలు సాగు చేయాల్సి ఉండగా,కేవలం 61 లక్షల ఎకరాల్లోనే రైతులు పంట సాగు చేశారని నివేదిక విడుదల చేసిన వ్యవసాయ శాఖ.ప్రధాన పంటైన వరి విస్తీర్ణం 62.78 లక్షల ఎకరాలు కాగా ప్రస్తుతం కేవలం 7.78 లక్షల(12.46%) ఎకరాల్లో మాత్రమే సాగు చేసిన రైతులు.48.93 లక్షల ఎకరాలు ఉండే పత్తి 38.57 లక్షల ఎకరాల్లో, 6.70 లక్షల ఎకరాలు ఉండే కంది 3.44 లక్షల ఎకరాల్లో, 5.21 లక్షల ఎకరాలు ఉండే మొక్కజొన్న 4.50 లక్షల ఎకరాల్లో, 4.20 లక్షల ఎకరాలు ఉండే సోయాబీన్ 3.31 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు చేసిన రైతులు.వీటితో పాటు పప్పు ధాన్యాలు, నూనె గింజల పంట సాగు కూడా తగ్గిపోయిందని తెలిపిన వ్యవసాయ శాఖ.ఊహించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం వల్లనే పంట సాగు విస్తీర్ణం తగ్గిందని చెప్తున్న వ్యవసాయ శాఖ అధికారులు.

# నియోజకవర్గంలోని వివిధ కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కుటుంబ సభ్యులకు పరామర్శలు.సంగారెడ్డి జిల్లా ఆందోళ్ నియోజకవర్గం మర్పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు బండి నాగయ్య అంత్యక్రియల్లో పాల్గొన్న అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్. రేగోడ్ మండలం మర్పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కీ.శే.బండి నాగయ్య బుధవారం చనిపోయిన విషయం తెలుసుకొన్న అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ వారి అంత్యక్రియల్లో పాల్గొని పుష్పాంజలి ఘటించి నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని తెలిపారు.వారి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఉన్నారు.**పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చంటి.** ఆందోల్ మాజీ ఎంపీపీ వెంకటేశం మనమడి మొదటి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్. ఈ కార్యక్రమంలో అందోల్ మండల మాజీ ఎంపీపీ బాలయ్య మండల ప్రెసిడెంట్ లక్ష్మణ్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు ఏఎంసీ మాజీ చైర్మన్ నాగభూషణం, చాపల వెంకటేశం,లింగం గౌడ్, శీను యాదవ్, మైనార్టీ నాయకుడు కాజపాషా,కన్సన్పల్లి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగూరు డ్యామ్ నుంచి నీటిని విడుదల చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

- సింగూరు ఎడమ కాలువ నుంచి సాగు కోసం 100 క్యూసెక్కుల నీటి విడుదల
- రెండు పంటల క్రాప్ హాలిడే తర్వాత నీటిని విడుదల చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ
- సింగూరు ఎడమ కాలువ మరమ్మతుల నేపథ్యంలో రెండు పంటలకు క్రాప్ హాలిడే ప్రకటించిన అధికారులు
- రైతులు పంట సాగు ఇబ్బందుల దృష్ట్యా నీటిని విడుదల చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ
- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.అందోల్ నియోజకవర్గంలో పంటలకు సాగు కోసం సంగారెడ్డి జిల్లా సింగూరు ప్రాజెక్టు నుంచి సింగూరు ఎడమ కాలువ ద్వారా మీరు విడుదల.రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.గురువారం సింగూర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువ ద్వారా అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ ,చౌటకూర్, ఆందోల్ మండలాలలో ఖరీఫ్ పంటల సాగు కోసం 100 క్యూసెక్కుల నీటిని గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో వర్షాలు లేకున్నప్పటికీ సింగూర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా నియోజకవర్గంలోని ఆయకట్టుకు సాగునీరు అందించడం కోసం ప్రభుత్వం మొదటి విడతలో 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.ఈ నీటితో ఆయకట్టు పరిధిలోని చెరువుల కుంటలు నింపడంతో పాటు పంటలు సాగు రైతులకు ప్రారంభించినట్లు తెలిపారు.సింగూరు నుండి ఆకట్టుకు నీరు విడుదల కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.**పుల్కల్ లోని విద్యాసంస్థలను తనిఖీ చేసిన మంత్రి...** మండల కేంద్రమైన పుల్కలోని రెసిడెన్షియల్ పాఠశాల కేజీబీవీపీ పాఠశాల, జూనియర్ కళాశాల, మోడల్ పాఠశాలలను మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థల నుండి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మర్చనున్నట్లు తెలిపారు.ఆయా విద్యాసంస్థలోని సమస్యలను త్వరలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యాసంస్థల్లో శానిటేషన్ పై దృష్టి పెట్టడంతో పాటు,సి ఎస్ ఆర్ నిధులతో ఆయా విద్యాసంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# గురుకులాల అంటే అంత చిన్న చూపు ఎందుకు రేవంత్ సారు....!

- పిట్టల్లా రాలిపోతున్న గురుకుల పిల్లలు.
- పట్టించుకొని సదరు కార్యదర్శులు.
- 48 గంటల్లో తెలంగాణలో ఏడుగురు గురుకుల విద్యార్థులు మృతి
- విద్యాశాఖ మంత్రిగా విఫలమైన రేవంత్ రెడ్డి

TGPA



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని తనుషా మహాలక్ష్మి ఆత్మహత్య,మహాబూబ్ నగర్ జిల్లా మల్దకల్లో ఇంటర్ చదవడం ఇష్టంలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన హరికృష్ణ అనే ఇంటర్ విద్యార్థిస్టేషన్ఘన్పూర్ మహాత్మాజ్యోతి బాపూలే రెసిడెన్సియల్లో వాకింగ్ చేస్తుండగా గుండెపోటు వచ్చి కిందపడి పడ్డ విద్యార్థిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన మణితేజ అనే విద్యార్థి.యువకుడి వేధింపులు భరించలేక వికారాబాద్ జిల్లా పరిగి మండలం యబాజీగూడకు చెందిన కేజీబీవీ విద్యార్థిని ఆత్మహత్య,పాలమాకుల కేజీబీవీలో పదో తరగతి చదువుతున్న నవీంద్ర (16) అనే విద్యార్థిని,యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్పేటలో గురుకులంలో సరైన వసతులు లేక,ఉండడం ఇష్టం లేక వసతి గృహంపై నుంచి దూకి పారిపోయేందుకు యత్నించి ప్రాణాలు కోల్పోయిన సంధ్య అనే విద్యార్థిని,యాదాద్రి భువనగిరి జిల్లా గుండాలలో ఆశ్రమ పాఠశాలలో నాలుగు రోజులుగా తీవ్రజ్వరంతో బాధపడుతూ భాను ప్రకాష్(13) అనే విద్యార్థి మృతి,ఆసిఫాబాద్లోని గిరిజన ఆశ్రమ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో జాయిన్ అయ్యి,ఈ నెల 11న ఇంటికి రాగా, తల్లిదండ్రులు కళాశాలకు వెళ్లాలని చెప్పగా పోనని ఇంటివద్దే ఉండి ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరేసుకున్న సుర్పం శేఖర్ (17) అనే విద్యార్థి.ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో విద్యార్థుల భవిష్యత్తుతో , ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు ప్రవర్తిస్తున్నారు. ఇదే మళ్ళీ పునరావృతం అయితే మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తా రోకోలు చేసి మీ ప్రభుత్వ మెడలు వంచక తప్పదని గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబాల కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించారు.

# బీసీ విద్యార్థులకు అన్యాయం

**హన్మకొండ జూలై 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం క్రింద విదేశాలకి పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను పెంచకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు విమర్శించినారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం క్రింద విదేశాలకు పంపే ఎస్సీ విద్యార్థుల సంఖ్యను 210 నుండి 500 కి పెంచటాన్ని ఆహ్వానిస్తున్నాం కానీ పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం క్రింద విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను 300 నుండి 800 కి పెంచే ప్రతిపాదిత ఫైల్ సీఎం ఓ లో ఆమోదం కోసం పది నెలలుగా ఎదురుచూస్తున్నా ఆ ఫైల్ పై ముఖ్యమంత్రి సంతకం పెట్టకుండా బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నాడని విమర్శించారు. అంబేద్కర్ విద్యానిధిలో ఒక యూనిట్ కి ఒకటిన్నర మంది విద్యార్థులు పోటీ పడుతుంటే పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం కింద ఒక యూనిట్ కి 20 మంది పోటీ పడుతున్నారు కాబట్టి లబ్ధిదారుల సంఖ్యను పెంచకుండా బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని అభిప్రాయపడినారు. బీసీలకు బడ్జెట్ లో 20 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించకుండా బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా ముఖ్యమంత్రి బీసీలను మోసం చేస్తూ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ధారబోయిన సతీష్ ఎర్రబొజ్జు రమేష్ చిన్నాల యశ్వంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం

- మంచిటినీ పైపు లైన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. హాజరైన మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచులు మల్లేష్, కృష్ణ, రాజు, శ్రీకాంత్, తదితరులు. అలాగే సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలో గల రెయిన్బో మెడోస్ కాలనీలో మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్లను ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి.హాజరైన మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో పర్యటించిన జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖల మంత్రి వర్యులు జి.వివేక్ వెంకటస్వామి సంగారెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా కార్మికుల సమస్యల పై వినతిపత్రం అందజేసిన సిఐటియు సంగారెడ్డి జిల్లా నాయకులు. వారు మాట్లాడుతూ కనీస వేతనాలు పెంచుతూ జీవోలను సవరించాలి అని అన్నారు.సిగాచి పరిశ్రమ ప్రమాదంలో మృతిచెందిన కార్మిక కుటుంబాలకు కోటి, క్షతగాత్రులకు 50 లక్షలు నష్టపరిహారం వెంటనే ఇప్పించాలి అని కోరారు.పరిశ్రమల్లో ప్రమాదాలను అరికట్టాలి, ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు.సిగాచి యాజమాన్యంను వెంటనే అరెస్ట్ చేయాలి అని డిమాండ్ చేస్తూ మంత్రికి విన్నవించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, జిల్లా కార్యదర్శి జి సాయిలు,జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి, నాయకులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ

## - సీపీ సన్ ప్రీత్ సింగ్



**ఖానాపూరం, జులై 17(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ పోలీస్ స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన వరంగల్ సీపీ సంప్రీత్ సింగ్ , ఈ తనిఖీలలో పోలీసు స్టేషన్ లోని రికార్డ్స్,పోలీసు స్టేషన్ పరిసరాలు, కేసుల వివరాలు మరియు సిబ్బంది పనితీరు ను అడిగి తెలుసుకున్నారు, ఈ తనిఖీ లలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ , నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి , దుగ్గొండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ లు ఎస్ఐ రఘుపతి, పోలీస్ సింబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఇస్నాపూర్‌లో జాతీయ రహదారిపై యు టర్న్ సమస్యను పరిష్కరించండి

- ట్రాఫిక్ సిఐ లాలు నాయక్ ని కోరిన యస్.ఆర్.కే యువసేన సభ్యులు
- సీఐ గారు అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా సమస్యను వివరణ
- ట్రాపిక్ పీఎస్‌లో ఉన్న సిబ్బందికి వినతి పత్రాన్ని ఇచ్చిన యువకులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ మీదుగా కొనసాగుతున్న జాతీయ రహదారి పనుల వల్ల ట్రాఫిక్ కు, యు టర్న్ ద్వారా పరిసర కాలనీలకు, గ్రామాలకు వేళ్ళే వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది యు టర్న్ దూరం అవ్వడంతో రాంగ్ రూట్ లో వేళ్ళే పరిస్థితి ఏర్పడింది దిని వలన వాహనదారులు అనేక ప్రమాదాలకు, ట్రాఫిక్ చలాన్ లకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి ఈ యెక్క ప్రధాన సమస్యను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన చౌరస్తా కు సమీపంలో యు టర్న్ ను ఏర్పాటు చేయగలరని ట్రాఫిక్ సిఐ లాలు నాయక్ ని కోరిన యస్.ఆర్.కే యువసేన సభ్యులు. దినిపై సానుకూలంగా స్పందించిన సిఐ మాట్లాడుతూ ఇదివరకు ప్రముఖ్ నగర్ ఎదురుగా ఉన్న యూ టర్న్ వద్ద ద్విచక్ర వాహనాలు,ఆటోలు వెళ్ళడానికి వీలుగా ఉండేలా ఏర్పాటు చేస్తామని దీని ద్వారా ట్రాఫిక్ ఏర్పడకుండా కొంతమేరకు యూ టర్న్ సమస్య తీరుతుందని వారు తెలియజేశారు. యూ టర్న్ కొరకు రాంగ్ రూట్ ఎంచుకునేవారు తిరిగి ప్రముఖ్ నగర్ వద్ద ఏర్పాటు చేస్తున్న యూ టర్న్ ను ఉపయోగించుకునెల సమాచారాన్ని అందిచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.కే యువసేన సభ్యులు జోగు ధన్ రాజ్,దీపక్ గౌడ్,షకీల్,అబ్దుల్,రాము,నవీన్,క్రాంతి,వినయ్ గౌడ్,రవితేజ,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

- కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో జిహెచ్ఎంసి ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ పరిశీలించారు. డివిజన్ పరిధిలోని NRP కాలనీకి వెళ్ళే మార్గములో కొంతమేర రోడ్డు గతుకుల మయంగా ఉండగా జి హెచ్ ఎమ్ సి నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. ఈ నిర్మాణ పనులను కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పరిశీలించడం జరిగింది అని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ కాంట్రాక్టర్ను ఆదేశించడం జరిగింది. అనంతరం బండ్లగూడ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ స్థానిక కాలనీవాసులతో ముచ్చటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. కాలనీలో పలు చోట్ల రోడ్డు సరిగా లేదని అలాగే డ్రైనేజీ వ్యవస్థ కొన్ని చోట్ల దెబ్బతినడం వల్ల మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు కార్పొరేటర్ కి తెలియజేయగా,జి హెచ్ ఎమ్ సి అధికారులతో సమీక్షించి త్వరలోనే డ్రైనేజీ మరియు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## దశాబ్ద కాలంగా పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులకు న్యాయం చేయాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోరుతూ అద్దంకి దయాకర్‌కు దరఖాస్తు సమర్పించిన కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్ జూలై 17(పిసిడబ్ల్యూ న్యూస్):** దాదాపు దశాబ్ద కాలానికి పైగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్న నిత్యం ప్రజా సంక్షేమం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శ్రమించిన పార్టీ క్రియాశీలక కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని వారి రాజకీయ ఎదుగుదలకు సహకరించాలని జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి నిన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థ గత పునర్నిర్మాణ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిపిసిసి ఇన్చార్జ్ అద్దంకి దయాకర్ కి అందజేసిన వినతిపత్రం ద్వారా కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఎన్ ఎస్ యు ఐ నుండి ప్రస్తుత డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనసాగుతూ గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా, సింగిల్ విండో చైర్మన్ గా మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీలో దాదాపు రెండు దశాబ్దాల నుండి కష్టపడుతున్నానని మా కష్టాన్ని గుర్తించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అవకాశం కల్పించాలని కోరుతూ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అద్దంకి దయాకర్ కి దరఖాస్తు ఫారం అందజేసినారు.

# నర్సంపేట నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

- రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట, జులై 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం లక్నేపెల్లి నుండి తిమ్మంపేట,మహ్మదాపురం మీదుగా దుగ్గొండికి వెళ్ళడానికి,గిర్నిబావి నుండి నందిగామ వరకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు,మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నా విషయం తెలుసుకొని,ఆ గ్రామాలకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని నర్సంపేట డిపో మేనేజర్ కి వినతి పత్రం అందచేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన అంటూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అని చెప్పి అధికారంలోకి వచ్చి గ్రామాలకు అస్సలు బస్సు సౌకర్యమే కల్పించలేదు,ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు మరియు మహిళలకు ఇబ్బంది కలగకుండా అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సమస్య వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం,ప్రజా సమస్యలపైన భారతీయ జనతా పార్టీ తరుపున కొట్లాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహరాములు ,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి ,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు ,జిల్లా ఎస్సి మోర్చా కన్వీనర్ కునమ్మల్లా పృథ్వీ ,శీలం సత్యనారాయణ ,కుంభం కోమల్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ,దుగ్గొండి మండల సీనియర్ నాయకులు నూతనకంటి శ్రీనివాస్ ,మండల ప్రధాన కార్యదర్శులు కాథరబాజీ చిరంజీవి ,కొండపాక మధు,జిల్లా నాయకులు,ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,నియోజకవర్గ నాయకులు,పట్టణ,మండల ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

# గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి



**హన్మకొండ : జులై 17(పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరర్ రావు ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు బండి రజిని కుమార్ అధ్యక్షతన హసన్ పర్తిలోని సుదన్ పల్లి, నాగారం గ్రామంలో, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంచార్జ్ గా కందుకూరి చంద్రమోహన్, కుమార్ యాదవ్, బండి రజిని కుమార్, కేతపాక చిన్ని హాజరయ్యారు. ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు బండి రజనీ కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో బి ఆర్ ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క మాటను నిజం చేయలేదని, ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వాసం కోల్పోయిందని అన్నరు. బి ఆర్ ఎస్ పార్టీకి విధేయుడిగా పార్టీ కష్ట కాలంలో పని చేసిన నాయకులను జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులు గా గెలిపించాలని బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులకు పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షులు మేక భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు పెసరు శరత్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆకారపు శంకర్, యూత్ అధ్యక్షులు, అల్లా సురేష్, అనిల్, బాలయ్య, పని, కృష్ణమూర్తి పార్ట్ గ్రామ పార్టీ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట్ లోని రైల్వే మ్యాను ఫ్యాక్టరింగ్ యూనిట్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్






**హన్మకొండ జులై 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట్‌లోని రైల్వే మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ వాస్తవ్ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ వాస్తవ్ సికింద్రాబాద్ డివిజన్ లోని రైల్వే మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్, కాజీపేట్ ను గురువారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో సికింద్రాబాద్ డివిజన్ లోని డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్ మరియు ఇతర ఉన్నతాధికారులు ఆయన వెంట ఉన్నారు. సంజయ్ కుమార్ వాస్తవ్ కాజీపేటలో నూతన రైల్వే మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్ కోసం జరుగుతున్న నిర్మాణ పనులను సవివరంగా పరిశీలించారు. సంబందిత అధికారులు పనుల పురోగతిపై సమగ్ర నివేదికను జనరల్ మేనేజర్ కి వివరించారు. ప్రాజెక్ట్‌ను త్వరిత గతిన పూర్తి చేసేలా పనులను మరింత వేగవంతంగా కొనసాగించాలని జనరల్ మేనేజర్ డివిజన్ అధికారులకు సూచించారు. జనరల్ మేనేజర్ నిర్మాణ స్థలంలో భద్రతా అంశాలను కూడా పరిశీలిస్తూ అన్ని భద్రతా మార్గదర్శకాలు మరియు విధానాలు తప్పకుండా పాటించేలా సూపర్ వైజర్లు మరియు అధికారులు నిర్ధారించుకోవాలని తెలియజేసారు. తదనంతరం మీడియా ప్రతినిధులతో సంభాషిస్తూ దక్షిణ మధ్య రైల్వే చేపడుతున్న అభివృద్ధి ప్రణాళికలను వారికి వివరించారు. ముందుగా సంజయ్ కుమార్ వాస్తవ్ సికింద్రాబాద్ నుండి కాజీపేట సెక్షన్ వరకు నిర్వహించిన రియర్ విండో తనిఖీలో ట్రాక్‌లు మరియు సిగ్నలింగ్ వ్యవస్థల భద్రతా అంశాలను పరిశీలించారు. యాదాద్రి జనగాం రైల్వే స్టేషన్ లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు మరియు అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా స్టేషన్లలో చేపట్టిన పునరాభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. తరువాత, జనరల్ మేనేజర్ కాజీపేట లోని కాకతీయ రన్నింగ్ రూమ్‌ను తనిఖీ చేసి, సిబ్బందికి అందుతున్న సౌకర్యాల గురించి లోకో పైలెట్లతో సంభాషించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆయన మొక్కను నాటారు. జనరల్ మేనేజర్ కాజీపేట రైల్వే స్టేషన్‌ను క్షుణ్ణంగా చేసిన తనిఖీలో ఆయన ప్రయాణీకుల సౌకర్యాలను సమీక్షించారు మరియు సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు. కాజీపేట లోని సిబ్బంది లాబీ మరియు రిలే గదిని కూడా ఆయన పరిశీలించారు. కాజీపేటలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ను కలిసి, తన ప్రాంతానికి సంబంధించిన రైలు అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించిన విజ్ఞాపనను సమర్పించారు. ఈ తనిఖీ సమయంలో జనరల్ మేనేజర్ వివిధ ప్రజా ప్రతినిధుల నుండి కూడా విజ్ఞాపనలను స్వీకరించారు.

## రెండు వేర్వేరు హత్యాయత్నం కేసుల్లో ఆరుగురు నిందుతులను అరెస్ట్ చేసిన పోలీసులు

**హన్మకొండ జులై 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎర్రగట్టుగుట్ట దగ్గర ఉన్న జి బి మయూరి వైన్స్ పక్కన జరిగిన గొడవలో ముచ్చెర్ల గ్రామానికి చెందిన 1) చిర్ర నరేష్ , తండ్రి పేరు: వీరన్న, వయస్సు: 30 సంవత్సరాలు, కులం : గౌడ, 2) చిర్ర రాము, తండ్రి పేరు: నాగేశ్వర్ రావు, కులం: గౌడ, 3) చిర్ర సుమన్, తండ్రి పేరు : నాగేశ్వర్ రావు, కులం: గౌడ్, 4) పరికిరాల కార్తిక్, తండ్రి పేరు: సాంబయ్య, కులం: చాకలిల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి మరియు హత్యాయత్నం కేసు నమోదు చేసి, అరెస్టు చేసినాము అని, కేసు పూర్తి వివరాలను హనుమకొండ ఎసిపి కి తెలుపుతూ గత సంవత్సరం క్రితం ముచ్చెర్ల గ్రామంలో ఒక వ్యక్తి అంత్యక్రియల కార్యక్రమంలో చిర్ర నరేష్ తో, మట్టెడ సంతోష్ ఏ చంటి, మరికొంత మంది వ్యక్తులు గొడవ పడి అతన్ని కొట్టి, బెదిరించగా చిర్ర నరేష్ వారిపై హసన్ పర్తి పోలిస్ స్టేషన్ లో కేసు పెట్టినాడు. అప్పటి నుండి మట్టేడ సంతోష్ కి మరియు చిర్ర నరేష్ కు గొడవలు జరుగుతున్నాయి. తేదీ:13.07.2025 రోజున మధ్యాహ్నం సమయంలో మట్టేడ సంతోష్, ల్యాదేల్ల శ్రీకాంత్, మట్టేడ కరుణాకర్ లు మయూరి వైన్స్ పక్కన ఆటో ఆపి మాట్లాడు కుంటుండగా అదే సమయంలో 1) చిర్ర నరేష్ , 2) చిర్ర రాము, 3) చిర్ర సుమన్, 4) పరికిరాల కార్తిక్ లు వన భోజనాలకు వెళ్లి మద్యం కోసం మయూరి వైన్స్ రాగ ఆటో లో ఉన్న మట్టేడ సంతోష్, చిర్ర నరేష్ ను కోర్ట్ కేసు రాజీ కావాలని అడగగా చిర్ర నరేష్, మట్టేడ సంతోష్ ను కులం పేరుతో దూషిస్తూ నేను కేసు రాజీ పడను అని చెప్పి గొడవ పెట్టుకొని మట్టేడ సంతోష్ ను కొడుతుంటే అడ్డువేల్లిన ల్యాదేల్ల శ్రీకాంత్, మట్టేడ కరుణాకర్ లను చేతులతో కొట్టి దాడి చేసి మట్టేడ సంతోష్ తలపై బండ రాళ్ళతో కొట్టగా మట్టేడ సంతోష్ ప్రాణాపాయ స్థితిలో గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. మరియు ఇట్టి గొడవ లో చిర్ర నరేష్ ను కూడా మట్టేడ సంతోష్, ల్యాదేల్ల శ్రీకాంత్, మట్టేడ కరుణాకర్ లు కొట్టగా చిర్ర నరేష్ తల పగిలింది. ఇట్టి గొడవలపై రెండు వర్గాల పై హత్యా యత్నం కేసులు నమోదు చేసి గురువారం Cr.No.387/2025 U/Sec. 296-b, 115(2), 118(1), 109(1) r/w 3(5) BNS, Sec.3(1) (r) (s), Sec.3 (2) (Va) (V) of SC/ST ACTలో నేరస్తులు అయిన A1) చిర్ర నరేష్, A2) చిర్ర రాము, A3) చిర్ర సుమన్, A4) పరికిరాల కార్తిక్ లను మరియు %Cr.No.388/2025 U/Sec. 118(1), 109(1) r/w 3(5) BNS కేసులో A2) ల్యాదేల్ల శ్రీకాంత్, A3 ) మట్టేడ కరుణాకర్ లను రిమాండ్ పంపించడం జరిగింది.

## రైల్వే జిఎం సంజయ్ కుమార్ వాస్తవ్‌ను కలిసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

- జాన్ పాక వద్ద ఆర్ యు బికు బదులు ఆర్‌ఓబి నిర్మించాలని కోరిన కలెక్టర్, కూడా చైర్మన్, వైస్ చైర్ పర్సన్



**హన్మకొండ : జులై 17(పిసిడబ్ల్యూ న్యూస్):** సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ వాస్తవ్ ను గురువారం కాజీపేటలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్పాయ్ లు కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ లోని జాన్ పాక ఎల్ సి 63ఏ ను మూసి వేస్తూ రైల్వే అండర్ బ్రిడ్జ నిర్మించాలని రైల్వే అధికారులు నిర్ణయించిన నేపథ్యంలో దాని ప్రక్క నుండి కుడా ఆధ్వర్యంలో ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటు చేస్తున్నందున రైల్వే అండర్ బ్రిడ్జ కు బదులు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్, కుడా చైర్మన్, వైస్ చైర్మన్ లు రైల్వే జీఎంకు కోరగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వీరి వెంట కుడా పిఓ అజిత్ రెడ్డి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# హుజూరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో టెన్త్ చదివే విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ...







- ప్రజాసంగ్రామ యాత్రలో పేదల కన్నీళ్లను చూసిన.
- విద్యార్థుల మొట్ట మొదటి ఆస్తి.
- తొలి ఆస్తిని నేను మీకు అందజేస్తున్నా.
- సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోండి.
- అంబేద్కర్, మోదీ స్పూర్తిగా రాణించండి.
- హుజూరాబాద్‌లో టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి...
- సైకిళ్లు అందుకున్న విద్యార్థుల్లో అవధుల్లేని ఆనందం.
- బండి సంజయ్ ప్రసంగిస్తున్నంత సేపు విజిల్స్, నినాదాలతో కేరింతలు కొట్టిన విద్యార్థులు..

**హుజురాబాద్,జూలై 17(పీసీడబ్ల్యూ న్యూస్):**ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచనకు కారణం ప్రజా సంగ్రామ యాత్రేనని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ప్రజా సంగ్రామ యాత్రలో కాళ్లకు చెప్పులు కూడా లేకుండా ఎంతో మంది పిల్లలు ఎండలో నడుస్తూ ప్రభుత్వ పాఠశాలలకు వెళుతున్న బాధాకరమైన దృశ్యాలను కళ్లారా చూశానని చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకునే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు హుజూరాబాద్ ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్ లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ తన చేతుల మీదుగా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి నిర్వహించిన సైకిల్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొని కాసేపు సైకిల్ తొక్కారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు జిల్లా అదనపు కలెక్టర్ తోపాటు విద్యాశాఖ అధికారులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతున్నంతసేపు సైకిళ్లు అందుకున్న బాలబాలికల ఆనందానికి అవధుల్లేవు. విజిల్స్, చప్పట్లు కొడుతూ నినాదాలు చేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. బండి సంజయ్ చేసిన ప్రసంగంలో ఏమన్నారంటే...

విద్యార్థుల మొట్ట మొదటి ఇష్టమై ఆస్తి సైకిల్. ఆ ఆస్తిని నేను మీకు అందజేస్తున్నా. ఇది ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఇస్తున్న గిఫ్ట్. సక్రమంగా వినియోగించుకోండి. ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసం గొప్ప కార్యాన్ని చేయాలని ప్రధాని మోదీ పదేపదే స్పూర్తిదాయకమైన సందేశం ఇస్తుంటారు. అందులో భాగంగానే ఈరోజు 'మోదీ గిఫ్ట్' పేరుతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నాం. ఇప్పటికే కరీంనగర్, సిరిసిల్లలో సైకిళ్లను పంపిణీ చేశాం. ఈరోజు హుజూరాబాద్ లో పంపిణీ చేస్తున్నం. ఈ మూడు ప్రాంతాల్లో ప్రతి ఒక్క విద్యార్థికి సైకిల్ అందిన తరువాతే ఇతర నియోజకవర్గాల్లో పంపిణీ చేస్తాం. దాదాదాపు 20 వేలకుపైగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నాం. ఇది నా సొంత ఆస్తి కాదు. ప్రభుత్వ నిధులు కాదు. కొన్ని సంస్థలు, దయార్ధ్ర హృదయులు ఇచ్చిన సీఎస్సార్ ఫండ్ తో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నా. సైకిల్ ఇవ్వాలనే ఆలోచన ఎందుకు వచ్చిందంటే,నేను పేదరికం నుండి వచ్చిన. నాకు చిన్నప్పుడు సైకిల్ తొక్కాలనే కోరిక ఉండేది కాదు. కొనే స్థోమత లేకుండే. మా నాన్న పదేపదే అడిగితే 15 పైసలు ఇచ్చేవారు. ఆ పైసలతో గంట సేపు కిరాయికి సైకిల్ తీసుకుని తొక్కేవాడిని. నేను ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్న సమయంలో 1650 కి.మీల దూరం పాదయాత్ర చేసిన. పాలమూరులో యాత్ర చేస్తున్న సమయంలో ఓ ఊరికి వెళ్లి కూలీలను కలిసిన. ఆ పక్కనే ఉన్న గుడిసెను చూపి ఇది కూలిపోయే గుడిసె. ఆ ఇంట్లో ముసలమ్మ, ఓ మానసిక వికలాంగుడైన బాలుడు ఉన్నాడు. స్కూల్ కు వెళ్లడం లేదని అతనిని పిచ్చోడిగా ముద్ర వేశారు. కానీ ఆ బాబును చూస్తే చాలా యాక్టివ్ గా కన్పించిండు. అతనిని పిలిచి నువ్వు స్కూల్ కు పోవాలంటే ఏం చేయాలి? నీ ఫ్రెండ్స్ ఎవరు? అని అడిగిన. అప్పుడు సార్ నా ఫ్రెండ్స్ అందరి దగ్గర సైకిళు న్నాయి. నేను సైకిల్ తొక్కాలని వెళితే దగ్గరకు రానీయడం లేదు. అందుకే నాకు స్కూల్ కు వెళ్లాలన్పించడం లేదు. అని అంటే సైకిల్ ఇప్పిస్తే స్కూల్ కు వెళతావా? అని అడిగితే ఎగిరి గంతేసి వెళతానని చెప్పారు. నేను వెంటనే సైకిల్ షాపుకు తీసుకుని సైకిల్ ఇప్పించా. అప్పటి నుండి ఆ అబ్బాయి రెగ్యులర్ గా స్కూల్ కు వెళుతున్నాడు. నా పాదయాత్రలో వేలాది మంది పిల్లలకు చెప్పులు కూడా లేకుండా ఎండలో తిరిగిన దృశ్యాలు కన్పించినయ్. కొన్ని వేల మందికి చెప్పులు కొనిచ్చిన. ఇయాళ నేను ఎంపీగా గెలిచానంటే 50 శాతం పిల్లలే కారణం. వాళ్లే నాకు ఓట్లేయించి గెలిపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు స్కూల్ కు వెళ్లాలంటే ఇంటి నుండి చాలా దూరం నడిచి వెళ్తున్నారు. ఆటోలు, బస్సుల్లో వెళదామంటే పైసలుండవు. సొంతంగా బండి కొనే స్థోమత ఉండదు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ పిల్లలకు స్పెషల్ క్లాస్ లు ఉంటాయి. దీంతో చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సైకిళ్ల పంపిణీని చేపట్టినం. ఈ సైకిళ్ల పంపిణీ సక్సెస్ ఫుల్ గా జరుగుతోంది. దేశవ్యాప్తంగా సానుకూల చర్చ జరుగుతోంది. విద్యపట్ల మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరించాలి. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు మాత్రమే కేటాయిస్తే, ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. మోదీ 11 ఏళ్ల పాలనలో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశారు. మోదీ ప్రభుత్వం వచ్చాక విద్యా రంగంలో వచ్చిన మార్పులను ఒక్కసారి గమనించండి. భేటీ బచావో భేటీ పడావో, సమగ్ర శిక్షా అభియాన్ సహా కేంద్రం విద్య కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను, నవోదయ, ఏకలవ్య, సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారు. మీరంతా కష్టపడి తలదించుకుని చదవండి. తల ఎత్తుకునేలా ఉన్నత స్థానానికి చేరుకోండి. పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యం ఉంటేనే సక్సెస్ అవుతారనే విషయాన్ని గుర్తుంచుకోండి. దీనికి బాబాసాహెబ్ అంబేద్కరే పెద్ద ఉదాహరణ. తినడానికి తిండిలేక పేదరికంలో ఉంటూ అంటరానివాడి అని హేళన చేసినా పట్టించుకోలే. అన్నీ దిగమింగుకుంటూ ఉన్నత చదువులు చదివి గొప్ప రాజ్యాంగాన్ని అందించి ఈ దేశ తలరాతనే మార్చేశారు. నరేంద్రమోదీ కూడా అంతే. పేదరికం నుండి వచ్చి చాయ్ అమ్ముకుంటూ ఎదిగిన నాయకుడు. ఈరోజు ప్రధాని అయ్యాక భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్ కేజీ నుండి 6వ తరగతి వరకు, మోదీ కిట్స్, ను పంపిణీ చేస్తాం. ఒక స్కూల్ బ్యాగ్ తోపాటు వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, రబ్బర్ ను,మోదీ కిట్స్, పేరుతో అందిస్తా. తప్పనిసరిగా వినియోగించుకుని బాగా చదువుకుని రాణించాలని విద్యార్థులను కోరుతున్నా.

# ఫేక్ సర్టిఫికెట్ల కేసులో తొమ్మిది మంది అరెస్ట్

**హన్మకొండ : జూలై17 (పిసిడబ్ల్యు న్యూస్):** కొద్ది రోజుల క్రితం నగరం లోని గోపాలస్వామి గుడి ప్రాంతం వేణురావు కాలనీలో హనుమాన్ ఆన్లైన్ సెంటర్ పేరుతో హనుమకొండ నయీం నగర్ కు చెందిన నల్లబెల్లి అమరేందర్ అను వ్యక్తి ఆన్లైన్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. అతను వివిధ వ్యక్తుల ద్వారా ప్రజలకు అత్యవసరంగా కావలసిన ఆధార్ కార్డులలో చేర్పులు, మార్పులు, సరిగా నమోదు గానీ జనన ధృవ పత్రాలు, నివాసం సర్టిఫికెట్లు వంటివి కావాలంటే అసలును పోలిన నకిలీ సర్టిఫికెట్ లు తయారు చేసి ఇచ్చేవాడు. అతనికి కొంతమంది తో సంబంధాలు ఉండి ఇందులో మీసేవ వద్దకు వచ్చిన ప్రజలకు అవసరం ఉన్న వివిధ సర్టిఫికెట్లు మరియు ఆధార్ నమోదు నిర్వాహకులతో పరిచయం ఉంచుకొని సదరు అమరేందర్ నకిలీ సర్టిఫికెట్లు తయారుచేసి ఆధార్ కార్డులలో నమోదు చేస్తుండగా అతనిపై కేసు అయి జైలుకు వెళ్ళాడు. అతనితో సంబంధాలు నెరపిన 9 మందిని గురువారం మట్టేవాడ పోలీసులు అరెస్ట్ చేసినారు. వారి వివరాలు నర్సంపేటలో ఆధార్ నమోదు కేంద్రం నిర్వహిస్తున్న జూలూరి




ప్రభాకర్ (56), వరంగల్ గోపాల స్వామి గుడి వద్ద ఆధార్ కేంద్రం నిర్వాహకుడు కొన్నె సురేష్ కుమార్ (40), పరకాలలో ఆధార్ నమోదు కేంద్రం నిర్వహిస్తున్న వేముల రాజేందర్ (35), హనుమకొండ పద్మాక్షి కాలనీలో ఆధార్ నమోదు కేంద్రం నిర్వహిస్తున్న గొల్లపల్లి శశికాంత్ (35), భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం బర్లగూడెం గ్రామంలో ఇంటర్నెట్ ఆన్లైన్ కేంద్రం నిర్వహిస్తున్న ఎస్ సాగర్ (32), హనుమకొండ నక్కలగుట్ట ప్రాంతంలో ఆధార్ నమోదు కేంద్రం నిర్వహిస్తున్న నీరటి రాజేష్ (35), నల్లబెల్లి మండలం శనిగరం కు చెందిన నాగపురి లిఖిత్ కుమార్ (24) ప్రైవేట్ జాబ్, వరంగల్ చింతల్ కు చెందిన నాయక్ (42) రియల్ ఎస్టేట్ బిజినెస్, వరంగల్ ఎల్లంబజార్లో జెడ్ ఎన్ ఆన్లైన్ సెంటర్ నిర్వాహకుడు ఎండి జుబేర్ (32) ల పైన కేసు నమోదు చేసినట్లు మట్టేవాడ పోలీసులు తెలిపారు. వీరంతా పోచం మైదాన్ కార్ల అడ్డ వద్ద ఉండగా మట్టేవాడ పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ ఐ సాంబయ్య మరియు సిబ్బందిని సిఐ టి. గోపి అభినందించారు.

## రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్‌కు సెలెక్ట్ అయిన ఆర్డీఎఫ్ విద్యార్థి




**నెక్కొండ జూలై17 (పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామంలో గల ఆర్డిఎఫ్ రెడ్లవాడ హై స్కూల్ కు చెందిన భూక్య మోక్షిత్ 4వ ,తరగతి విద్యార్థి ఈనెల 3న హకీంపేటలో జరిగిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్లో మంచి ప్రతిభను కనబరిచి సీటు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ .చేరాలు , ఆర్డిఎఫ్ జనరల్ సెక్రటరీ, కిరణ్ ,ఇన్చార్జులు రవి, రాజు, మరియు పిఈటి నాగేశ్వర్, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# ఉపాధి హామీ పనులపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక





**యాదాద్రి జూలై17 (పిసిడబ్ల్యు న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2024 మార్చి నెల మొదటి తేదీ నుంచి 2025 ఏప్రిల్ చివరి తేదీ వరకు మొత్తం ఖర్చు 4 కోట్ల 32 లక్షల రూపాయలకు తనిఖీ నిర్వహించడం జరిగింది. అందుకుగాను 15004 రూపాయలకు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అందులో కూలీలా వేతనాలు మరియు మెటీరియల్ ఖర్చులతో కలిసి కూలీలా వేతనాలకు సంబంధించి అందినవా, పనులకు సంబంధించిన వివరాలను పనిప్రదేశానికీ వెళ్లి పనులను కొలతలు వేసి ఉపాధి సిబ్బంది నిర్వహించిన ఎంబిలో నమోదు చేసిన దానికి ప్రత్యేకంగా చూసి కొలతలు వేసింది సరిపోయిందా లేదా అని సరిచూడటం జరుగుతుంది. తేడాలు, సమస్యలు కూలీలా నుంచి వచ్చిన గ్రామ సభలో పరిష్కరించుకోవాలి అలా కాకుండా ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావేదికలో ప్రిసైడింగ్ అధికారికీ సరైన ఆధారాలను చూపించి పరిష్కరించుకోవడం జరుగుతుంది. కానీచో పై అధికారులు తీసుకునే చర్యలకు కట్టుబడి ఉండాలి. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డీఓ గుర్రం సురేష్ , జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి , ఎంపిడిఓ జె రాములు నాయక్,విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య వర్ధన్, ఎస్ఆర్పీ నర్సయ్య, ఏపీఓ బి రమేష్, ఈసీ ఎస్ శ్రీనివాస్,టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు,డిఆర్పీలు, విఎస్ఎలు, ఉపాధి హామీ ఏఫ్ఏలు,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఆలేరులో బస్సు నడిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదాద్రి జూలై17 (పిసిడబ్ల్యు న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు బైపాస్ రోడ్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బస్సు నడిపారు.ఆలేరు మండలంలో పలు గ్రామ ప్రజల కోరిక మేరకు కూకట్ పల్లి డిపోకు చెందిన ఆర్ టి సి బస్ ను జగద్గిరిగుట్ట నుండి ఆలేరు, బహుద్దూర్ పేట, మంతపురి, దిలావర్ పూర్, ఇక్కుర్తి, శర్బనాపురం, మటూర్, అమ్మనబోల్, గోలనుకొండ మీదుగా జీడికల్ వరకు ఏర్పాటు చేశారు. దీంతో బస్సు నడిపి ఆ రూట్ లో సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేహార్ హరి,సీఐ శ్రీలత, ఎడిసి సూరిబాబు, పాల్గొన్నారు.



# వీరమల్లుతో వెలిగిన బుర్జ్ ఖలీఫా



పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'హరి హర వీరమల్లు' సినిమా ఈనెల 24న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. తెలుగుతో పాటు, తమిళ్, హిందీ ఇతర భాషల్లోనూ పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కాబోతున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు పెద్దగా జరగడం లేదు అంటూ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ షూటింగ్ పూర్తి చేయడమే గొప్ప విషయం అయింది. అలాంటిది ఆయన ప్రమోషన్స్‌కు హాజరు అవుతాడా అంటే ఖచ్చితంగా డౌటే అంటున్నారు. కనీసం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అయినా ఆయన వస్తాడా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వీరమల్లు సినిమాకు సోషల్ మీడియాలో అభిమానులు ప్రచారం చేస్తున్నారు. దర్శకుడు జ్యోతికృష్ణ మీడియా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నా పెద్దగా ప్రయోజనం ఉండటం లేదు, నిర్మాత ఎఎం రత్నం సైతం సినిమా ప్రమోషన్స్‌కు ప్రయత్నాలు చేస్తున్నాడు. హీరోయిన్‌గా నటించిన నిధి అగర్వాల్‌ను ముందు పెట్టి ప్రచారం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొత్తానికి వీరమల్లు సినిమాను జనాల్లోకి తీసుకు వెళ్లడం కోసం తీవ్రంగా ప్రయత్నాలు అయితే జరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం అయిన బుర్జ్ ఖలీఫాపై స్క్రీనింగ్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు. బుర్జ్ ఖలీఫా పై అంతర్జాతీయ స్థాయి ఈవెంట్స్, సెలబ్రిటీల ఫోటోలు, ఇతరు ముఖ్య ఘట్టాలను స్క్రీనింగ్ చేయడం మనం చూస్తూ ఉంటాం.హరి హర వీరమల్లు సినిమాకు ఉన్న క్రేజ్ నేపథ్యంలో అక్కడ ప్రదర్శించడం అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమా పబ్లిసిటీకి ఇది దోహద పడుతుంది. ఇప్పటికే సినిమా ట్రైలర్‌కి వచ్చిన పాజిటివ్ బజ్ నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెరిగాయి. అంతకు ముందు వరకు ఈ సినిమా ఎలా ఉంటుందో అని పవన్ కళ్యాణ్ అభిమానులు సైతం అనుమానం వ్యక్తం చేశారు. ఆ తర్వాత వారే ట్రైలర్ అనుకున్నంత బ్యాడ్‌గా ఏమీ లేదు. కనుక సినిమా కూడా బాగానే ఉంటుందేమో అని అంటున్నారు. ఈ సినిమా పబ్లిసిటీ ఇంకాస్త జోరు పెంచితే, ఇతర సెలబ్రిటీలను అయినా ముందుకు తీసుకు వస్తే తప్పకుండా సినిమా భారీ వసూళ్లు

# సెన్సార్ బోర్డుపై అనురాగ్ కశ్యప్ విమర్శలు



సెన్సార్ బోర్డు ఫిల్మ్ సర్టిఫికేషన్ పై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాలీవుడ్ నటి శ్రేయ ధన్వంతరితో పాటు టాలీవుడ్ దర్శకుడు తరుణ్ భాస్కర్ తదితర సినీ ప్రముఖులు సెన్సార్ బోర్డు తీసుకుంటున్న నిర్ణయాలపై విమర్శలు గుప్పించారు. మలయాళ సినిమా 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సినిమా విషయంలో సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర పేరు జానకి అని ఉండటం వల్ల అది సీతా దేవికి మరో పేరు అని ఆ పేరు తొలగించాలని సెన్సార్ బోర్డు కోరింది. దీంతో, సెన్సార్ బోర్డును తప్పుబడుతూ పలువురు విమర్శలు గుప్పించారు. తాజాగా ఇదే అంశంపై ప్రముఖ ఫిలింమేకర్, నటుడు అనురాగ్ కశ్యప్ మాట్లాడుతూ... కథలు రాసేటప్పుడు పురాణాల్లోని పేర్లను ఉపయోగించవద్దని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. దీని గురించి మనం ఆలోచించాలని... బతికున్న వ్యక్తుల పేర్లను పాత్రలకు ఎలాగో పెట్టలేము... ఇక మన పాత్రలకు XYZ, 123, ABC అనే పేర్లు పెట్టుకోవాలా అని ప్రశ్నించారు. సెన్సార్ బోర్డు మహారాష్ట్రలో ఉంటుందని... అక్కడ కూర్చున్న వారికి హిందీ సరిగా అర్థంకాదని... దీంతో కొన్ని పదాలను వారు తప్పుగా అర్థం చేసుకుని అభ్యంతరాలను వ్యక్తం చేస్తుంటారని చెప్పారు.

# కింగ్‌డమ్. అన్న అంటేనే..




విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం కింగ్‌డమ్.సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నా రు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కింగ్‌డమ్'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, 'హృదయం లోపల' గీతం విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి రెండవ గీతం 'అన్న అంటేనే' విడుదలైంది. 'కింగ్‌డమ్' నుంచి 'అన్న అంటేనే' గీతాన్ని బుధవారం సాయంత్రం విడుదల చేశారు నిర్మాతలు. ఉత్సాహవంతమైన గీతాలతో అందరినీ ఉర్రుతలూగిస్తున్న అనిరుధ్ రవిచందర్.. 'కింగ్‌డమ్' కోసం ఈ భావోద్వేగ గీతాన్ని స్వరపరిచారు. ఈ అద్భుతమైన గీతం హృదయాలను హత్తుకునేలా ఉంది. సోదరభావానికి ఒక వేడుకలా 'అన్న అంటేనే' గీతముంది. వినోదాన్ని అందించే పాటలు ఎన్నో ఉంటాయి. కానీ బంధాలను గుర్తుచేసే పాటలు, మనసుని తాకే పాటలు అరుదుగా వస్తాయి. అలాంటి అరుదైన గీతమే 'అన్న అంటేనే'. సోదరులుగా విజయ్ దేవరకొండ, సత్యదేవ్ కొత్తగా కనిపిస్తున్నారు. నిజ జీవితంలో అన్నదమ్ముల్లాగా తెరపై కనిపిస్తున్నారు. ఇద్దరూ తమదైన నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో పాటలోని భావోద్వేగ లోతుని చక్కగా పండించారు. ఈ గీతం తోబుట్టువుల ప్రేమకు పరిపూర్ణమైన నివాళిలా ఉంది. 'అన్న అంటేనే' గీతాన్ని అనిరుధ్ స్వరపరచడంతో పాటు ఆలపించడం విశేషం. తనదైన సంగీతంతో, గాత్రంతో అనిరుధ్ మరోసారి కట్టిపడేశారు. వరుస బ్లాక్‌బస్టర్ గీతాలను అందిస్తూ, పాట పాటకు తన స్థాయిని పెం చుకుంటూ వెళ్తున్న అనిరుధ్.. ఇప్పుడు ఈ భావోద్వేగ గీతంతో కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. కృష్ణకాంత్ అందించిన సాహిత్యం అందరినీ కదిలించేలా ఉంది. ప్రతిభగల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి 'కింగ్‌డమ్' కోసం అద్భుతమైన కథను ఎంచుకొని, ఆ కథను అంతే అద్భుతంగా తెరపైకి తీసుకొచ్చి.. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు.

# 'స్పిరిట్' బ్యూటిఫుల్ ఫిలిమ్.. పుండు మీద కారం చల్లిన త్రిప్తి!



స్పిరిట్ కాస్టింగ్ ఎంపిక విషయంలో దీపికతో సందీప్ వంగా విభేధాల గురించి చాలా చర్చ సాగుతోంది. దీపిక యారొగెన్సీ కారణంగా అవకాశం కోల్పోయిందని చాలా మంది భావిస్తున్నారు. ఇది కేవలం ఎనిమిది గంటల పనిదినం లేదా అదనపు పారితోషికం, లాభాల్లో వాటా కోరడం వంటి చిన్న విషయాలే కాదు... అంతకుమించి దీపిక ఫెమినిజాన్ని, బాసిజాన్ని ప్రదర్శించి చివరికి గొప్ప అవకాశం కోల్పోయిందని చెబుతున్నారు. ఇదిలా ఉండగానే పుండు మీద కారం చల్లినట్టు ఇప్పుడు త్రిప్తి దిమ్రీ లైన్ లో కొచ్చింది. ఈ బ్యూటీ చాలా సింపుల్ గా స్పిరిట్ గురించి ఒక కామెంట్ చేసింది. స్పిరిట్ బ్యూటిఫుల్ ఫిలిం! ఇందులో నేను నటిస్తున్నాను అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం మరో సౌత్ హీరో విశాల్ సరసన నటిస్తున్నానని పేర్కొన్న త్రిప్తి దిమ్రీ, ఆ సినిమా రిలీజ్ కి వస్తున్నందున దానిపైనే పూర్తిగా దృష్టి పెట్టానని తెలిపింది. ఆ తర్వాత వంగాస్ స్పిరిట్‌లో నటిస్తున్నానని తెలిపిన త్రిప్తి, ఇది బ్యూటిఫుల్ ఫిలిం అని పేర్కొంది. ఇదివరకూ వచ్చిన కథనాల ప్రకారం.. సెప్టెంబర్ లో స్పిరిట్ షూటింగ్ ప్రారంభం కానుంది. నిర్మాత ప్రణయ్ వంగా ఇప్పటికే దీనిని ఖరారు చేసారు. తాజా ఇంటర్వ్యూలో దీపిక ఎగ్జిట్ కి కారణం ఏమిటో ప్రస్థావించకుండానే .. బ్యూటిఫుల్ ఫిలింలో దీపిక అవకాశం కోల్పోయిందని చెప్పకనే చెప్పింది త్రిప్తి దిమ్రీ.

# రెండేళ్ల గ్యాప్ ..!



మెగా ఫ్యామిలీ నుంచి హీరోగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన సాయి దుర్గ తేజ్ కెరీర్ ఆరంభంలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేశాడు. 2014లో పిల్లా నువ్వు లేని జీవితం సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన సాయి తేజ్ ఏడాదికి రెండు మూడు సినిమాల చొప్పున చేస్తూ వచ్చాడు. 2015లో రేయ్, సుబ్రమణ్యం ఫర్ సేల్, 2016లో సుప్రీం, తిక్క, 2017లో విన్నర్, నక్షత్రం, జవాన్ సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చాడు. 2020 వరకు ఈయన వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తూనే వచ్చాడు. కానీ ఈ మధ్య కాలంలో ఈ మెగా హీరో సినిమాలు చూద్దామన్నా కనిపించడం లేదు. 2023లో చివరగా బ్రో సినిమాతో ఈ మెగా హీరో వచ్చాడు. పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో సాయి దుర్గ తేజ్ ముఖ్య పాత్రలో నటించాడు. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆడలేదు. ఆ సినిమా తర్వాత సాయి తేజ్ వెంటనే సినిమాను కమిట్ కాలేదు. విరూపాక్ష సినిమాతో వంద కోట్ల క్లబ్‌లో చేరిన సాయి తేజ్ ఆ రేంజ్ సినిమా కోసం చాలా వెయిట్ చేశాడు. ఎట్టకేలకు సంబరాల యేటి గట్టు అనే సినిమాను మొదలు పెట్టాడు. ఆ సినిమా షురూ అయ్యి చాలా కాలం అయింది. ఈ ఏడాది ప్రథమార్థంలోనే సినిమా విడుదల చేయాలని భావించినప్పటికీ సాధ్యం కాలేదు. మొన్నటి వరకు సినిమాను సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో విడుదల చేయాలని భావిస్తున్నట్లు మేకర్స్ చెబుతూ వచ్చారు. కానీ ఇప్పుడు ఈ ఏడాదిలోనే సినిమా విడుదల సాధ్యం అయ్యేలా లేదు. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం సంబరాల యేటి గట్టు సినిమా విడుదల తేదీని మార్చబోతున్నారు. షూటింగ్ చివరి దశకు చేరుకున్నా కూడా విడుదల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. సోలో రిలీజ్ కోసం కాస్త ఎక్కువ సమయం వేచి చూడాలని భావిస్తున్నారు. ఇప్పటికే సాయి దుర్గ తేజ్ సినిమా వచ్చి చాలా కాలం అయింది. ఇప్పటి వరకు ఆయన నుంచి సినిమాలు మాత్రం రాలేదు. సాయి దుర్గ తేజ్ సినిమా వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు కొత్త సినిమాను విడుదల చేయక పోవడంతో మెగా ఫ్యాన్స్‌తో పాటు, రెగ్యులర్ ప్రేక్షకులు, మీడియా సర్కిల్స్ వారు ఈ మెగా హీరోపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.




# అమెరికాలో 'శంభాల' హవా..

## టీజర్ తోనే స్ట్రాంగ్ బజ్!

యంగ్ హీరో ఆది సాయికుమార్ తనదైన నటనతో వేరియేషన్ పాత్రల్లో కనిపిస్తూ అభిమానులకు మరింత దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల అతను ఎంచుకుంటున్న కథలు, కథానాయికలు కొత్తగా ఉండడమే కాకుండా, మార్కెట్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇప్పుడు నటిస్తున్న శంభాల: ఎ మిస్టికల్ వరల్డ్ సినిమా టీజర్‌కు విదేశీ తెలుగు సభలో అద్భుత స్పందన లభించింది. ఈ సినిమాకు సంబంధించి పోస్టర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి వైరల్ ట్రాక్ రికార్డు అందుకున్నాయి. ఈ చిత్రాన్ని యుగంధర్ ముని దర్శకత్వంలో షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహీధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మిస్తున్నారు. సినిమా పక్కా సూపర్ నేచురల్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగనుందని టీజర్ ద్వారా ఒక క్లారిటి అయితే ఇచ్చేశారు. ఆది పాత్రలో అంతరంగిక పోరాటం, విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అన్నీ ప్రేక్షకుల మనసును ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల విడుదలైన మేకింగ్ వీడియో కూడా సినిమాపై అంచనాలను పెంచింది. తాజాగా అమెరికాలో జరిగిన ప్రముఖ తెలుగు సంఘం నార్త్ అమెరికా తెలుగు సొసైటీ 2025 ఈవెంట్‌లో 'శంభాల' టీజర్‌ను ప్రదర్శించడం హైలైట్‌గా మారింది. టాలీవుడ్ ప్రముఖులు అల్లు అర్జున్, సమంత, శ్రీలీల, సుకుమార్ ఈ వేడుకలో పాల్గొనగా, సంగీత దర్శకుడు ఎస్ థమన్ లైవ్ స్టేజ్ పర్ఫామెన్స్ ఇచ్చారు. అదే సమయంలో థమన్ తాను ఆలపించిన నేపథ్య సంగీతంతో 'శంభాల' టీజర్‌ను ప్రదర్శించడం ప్రేక్షకులను ఆహ్లాదానికి గురిచేసింది. ఆదిని చూసి అందరూ చప్పట్లతో మద్దతు ఇచ్చారు.